
## ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలి కలెక్టర్కు విజ్ఞాపన పత్రం సిఐటియు

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 22**




మహబూబ్నగర్ జిల్లాలో పలు ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు సెక్యూరిటీ గార్డులుగా ప్రైవేటు హాస్పిటల్స్ విద్యా వైద్య సంస్థల్లో పరిశ్రమల్లో మాల్స్ అన్ని రకాల వాణిజ్య ప్రైవేటు హెూటల్స్ రకరకాల వాటిలో వాటిల్లో సెక్యూరిటీ గార్డులుగా నిరుద్యోగులను నియమింపజేసి రోజుకు 14 నుంచి 18 గంటలు పనిచేఈ స్తూ 5000 రు !!నుండి 6000 వరకు వేతనాలు ఇస్తూ నెలలో 30 రోజులు పని చేస్తేనే మొత్తం జీతం ఇస్తారని, వారాంతపు సెలవులు కానీ పీఎఫ్ ఈఎస్ఐ ఎలాంటి సౌకర్యాలు ఇవ్వకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని. అత్యవసర అత్యవసర సెలవులు సావుకు పెళ్ళికి పేరంటానికి కూడా ఇవ్వడం లేదని, సెలవు తీసుకున్న జీతాలు కట్ చేస్తారని సిఐటియు మహబూబ్నగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి విజ్ఞాపన పత్రం అందజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు వర్ధగాలన్న లు విజ్ఞాపన పత్రం ఇచ్చి కార్మికుల యొక్క శ్రమను దోపిడీ చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని, కనీస వేతనాలు అమలు చేయించాలని, సెక్యూరిటీ గార్డులుగా వెట్టిచాకిరి చేయిస్తున్న ఏజెన్సీల రిజిస్ట్రేషన్స్ రద్దు చేయాలని వారు కలెక్టర్కు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ గారు (డి సి ఎల్) డిస్టిక్ కమిషన్ ఆఫ్ లేబర్ గారికి జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి కనిష్ట వేతనాలు ఇతర సౌకర్యం కల్పించాలని అసిస్టెంట్ కమిషనర్ లేబర్(ఎ సి ఎల్ )స్వామి గారిని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీలు కూడా మూడు నుంచి ఐదు లక్షల వరకు నిరుద్యోగులతో వసూలు చేసుకుని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఏజెన్సీలలో నియమిస్తున్నారని దీనిపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీలపై కూడా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఐక్యమత్యంతో మాల శక్తి చాటాలి

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 22**

ఈనెల 27న నాగర్ కర్నూల్ లో జరిగే మాలల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ చెన్నయ్య తెలిపారు. సోమవారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో టీఎన్జీవో భవనంలో మాలల ఆత్మగౌరవ సభ జరిగింది.సందర్భంగా చైర్మన్ చెన్నయ్య మాట్లాడుతూ మాలల ఆత్మగౌరవ సభను ఉమ్మడి జిల్లాలోని మాలలుఅందరూ తండోపతండాలుగా తరలివచ్చి మాలల ఆత్మ బంధువులు సత్తా చాటాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా వర్గీకరణ పేరుతో రాజకీయ పార్టీలుతమ స్వలాభం కోసం కుట్రలు చేసి పబ్బం గడుపుతున్నాయి. అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి రాజకీయ పార్టీలు తూట్లు పొడిచి వర్గీకరణ పేరుతో ఎస్సీల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయిఅని వెంటనే వర్గీకరణ ప్రయత్నాన్ని విరమించుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు మంత్రి నరసింహయ్య, మాల జేఏసీ నాయకులు కేశవులు,కిషన్, రాములు,రవి,రామచందర్ వెంకటేశ్వర్లు,గోపాల్,లక్ష్మణ్, వెంకటస్వామి, కాడం రాఘవేందర్, కృష్ణ, నరేష్ యాదయ్య కనకరాజు, బాలరాజు తదితర మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## సౌత్ జోన్ నేషనల్ లో బంగారు పతకం సాధించిన కొత్తగూడెం విద్యార్థిని.

**(భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ సమాజం జిల్లా బ్యూరో)**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంటూరు జిల్లాలో 35వ సౌత్ జోన్ నేషనల్ టోర్నమెంట్స్ ఈనెల 17 1819 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చు0చుపల్లి మండలం కు చెందిన సింధు మిక్స్ రిలే ఫోర్ ఇంటు ఫోర్ రన్నింగ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి ఉమెన్స్ కాలేజ్ లో డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న మాలోత్ సింధు బంగారం పథకం సాధించినట్లు కోచ్ లు మా లోతు నరేష్ ఎస్ శ్రీనివాసు లు మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపారు ఈ విషయం తెలుసుకున్న సింధు తల్లిదండ్రులు స్నేహితులు ఉపాధ్యాయులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు రాబోయే రోజుల్లో ఇంకా నైపుణ్యాన్ని పెంచుకొని ఇలాంటి బంగారు పతకాలు ఎన్నో సాధించాలని కోరారు

# కారు,బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి

**మహబూబాబాద్,అక్టోబర్21(తెలంగాణ సమాజం):**

మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. కారు, బైక్ ఢీ కొన్న ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మహబూబాబాద్ మండలం జామాండ్లపల్లి శివారు ఫారెస్ట్ అర్బన్ పార్క్ వద్ద చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో ప్రియదర్శిని విద్యార్థి కి మొదటి స్థానం

**(భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ సమాజం జిల్లా బ్యూరో)**

కాకతీయ యూనిర్సిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం నిర్వహించిన అథ్లెటిక్స్ (క్రాస్ కంట్రీ ) పోటీలో 10 కిలోమీటర్లు విభాగంలో స్థానిక ప్రియదర్శిని డిగ్రీ %ఙ% పీ. జీ కళాశాల కు చెందిన బి. కాం మొదటి సంవత్సరం చదువుతున్న మాలోత్ అఖిల్ ప్రథమ స్థానం కైవసం చేసుకొని త్వరలో జరగబోయే ఆలిండియా యూనివర్సిటీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు తెలియజేసినారు. ఈ సందర్భముగా అఖిల్ ను సోమవారం సాయంత్రం కళాశాల ఆవరణలో సత్కరించి అభినందించారు ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు , ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నయీం పాషా మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఆలిండియా యూనివర్శిటీ పోటీలకు తమ కళాశాల నుండి ఇద్దరు ఎంపికైనట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్ పి.డి కాశిమల్ల రమేష్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రధానమంత్రి విశ్వకర్మ చెక్కును అందించిన బిజెపి నాయకులు.

### చేతి వృత్తి దారులకు మహిళలకు ఆర్థికంగా ఎదిగేందుకు విశ్వకర్మ పథకం- అనిపిరెడ్డి నాగిరెడ్డి.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 21.**

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం చేతి వృత్తిదారులకు మహిళలకు తమ స్వయం శక్తితో ఎదిగేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని బిజెపి మండల నాయకులు అనిపి రెడ్డి నాగిరెడ్డి అన్నారు.సోమవారం విశ్వకర్మ పథకం లో భాగంగా చేతి వృత్తుదారులకు విడుదలైన లక్ష రూపాయల చెక్కులను బిజెపి మండల నాయకులు అనిపిరెడ్డి నాగిరెడ్డి ఆధ్వర్యంలో దామరచర్ల మండల కేంద్రానికి చెందిన శిరసాల పద్మకు చెక్కును అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని కులాలకు చెందిన వారు విశ్వకర్మ పథకానికి అర్హులని ప్రధానమంత్రి మోడీ వెనకబడ్డ కులాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ పథకం ను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కందుల సైదిరెడ్డి బద్రి గౌడ్ పగిడి పరశురాముల అనిపి రెడ్డి సింధూరి తదితరులు ఉన్నారు



## నెక్కొండ ఎస్సై మహేందర్ చే పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**నెక్కొండ అక్టోబర్ 22 తెలంగాణ సమాజం**

నెక్కొండ మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నెక్కొండ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. మహేందర్ చే పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వన ప్రేమికుడు జాతీయ అవార్డు గ్రహీత నల్లగొండ సమ్మయ్య బహుగుణ మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై ఎం. మహేందర్ వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన మా పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని స్మరించుకొని ఘన నివాళులర్పించారు. కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణకు సామాజిక సేవగా కొన్ని సంవత్సరంల నుండి తన వంతు ఓపికగా స్వయం కృషి పట్టుదలతో కొన్ని వేల మొక్కలు నాటడం సంరక్షణ చేసి చెట్లను పెంచడం మహా అద్భుతం. ఇతను సేవ దేశానికి ఆదర్శనీయమని కొనియాడి నల్లగొండ సమ్మయ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బి. మోహన్ నాయక్ హెూంగార్డ్ ఎన్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్

### శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**రంగారెడ్డి,అక్టోబర్21(తెలంగాణ సమాజం):**

రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి సీఎం రేవంత్రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు ఇక్కడ విద్య అందించనున్నారు. పోలీసులు, ఎక్సైజ్, ÷ర్, ఎస్పీఎఫ్ ఉద్యోగుల పిల్లలు ఇక్కడ విద్యనభ్యసించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ఆలోచించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. ఈ నేపథ్యంలోనే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్కు శంకుస్థాపన చేశామన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ గత ప్రభుత్వం పార్టీ కోసం పోలీసులను ఉపయోగించుకుంది తప్ప.. ప్రజా సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో యువత శ్రేయస్సు కోసం మొదటిగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు.'

## మృతుడు కందికంటి అంజయ్యకు నివాళి దాన సంస్కారాలకు 10,000 ఆర్థిక సాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్.

**నకిరేకల్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 21.**

కంది కంటి అంజయ్య మాదిగ ఉద్యోగ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వంపై కలబడి నిలబడి పోరాడారని ఆయన అకాల మరణం తనను కలిసి వేసిందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్ వాపోయారు.నకిరేకల్ మాదిగ ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కందికంటి అంజయ్య మాదిగ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ సోమవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ధైద రవీందర్ అంజయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం దాన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయమును కుటుంబ సభ్యులకు అందించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.భర్త కోసం రోధిస్తున్న భార్యను ఓదార్చి పిల్లల కోసం ధైర్యంగా ఉండాలని కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.





## తిమ్మారెడ్డి గూడెం కు బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కి వినతి

**వేములపల్లి తెలంగాణ సమాజం ప్రతినిధి:**

మలి దశ ఉద్యమ కారులను గుర్తించి వారికీ ముఖ్య మంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అదే విధంగా తిమ్మారెడ్డి గూడెం కు బస్సు సౌకర్యం కలిపించాలని, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం సమర్పించిన తిమ్మారెడ్డి గూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలంగాణ ఉద్యమ ఫోరమ్ వేములపల్లి మండల కమిటీ అధ్యక్షులు నల్లగంతుల వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి తండు నాగేష్ ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# ఉదన్రావుపల్లి గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలి

**దోమ అక్టోబర్ 22 తెలంగాణ సమాజం రిపోర్టర్**

పరిగి నియోజకవర్గం దోమ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉదన్ రావుపల్లి గ్రామాన్ని నూతన గ్రామ పంచయతిగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతి పత్రం అందించారు.మండలానికి 2 కిలోమీటర్ దూరంలో ఉన్న ఉదన్ రావుపల్లి గ్రామం ఉండటంతో అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని వాపోయారు.దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని గ్రామస్తులు చెప్పారు.



